బాధ్యతాయుతంగా పనిచేయాలి

● నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

మాగనూరు, జూలై 1 : ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. సోమవారం మాగనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తని ఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినందునా అవగాహనతో వాటిని అమలు చేసేలా చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో కేసుల నమోదు తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. డయల్ 100కాల్స్‌కు వెంటనే సమాధానమివ్వాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని చెప్పారు.

స్టేషన్ కర్ణాటక బార్డర్‌లో ఉన్నందునా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని, సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహ్మద్ అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుడి మృతికి సంతాపం

లక్ష్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, జూలై 1 : మండల కేంద్రానికి చెందిన పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు, నిడుగుర్తి పాఠశాల హెచ్‌ఎం లక్ష్మిరెడ్డి(52) గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. సోమవారం మండల కేంద్రం లో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ నాయకులు రమేశ్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు నివాళులర్పించారు.

పేదలకు అండగా ప్రభుత్వం

● కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మక్తల్ ఎమ్మెల్యే

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాగనూరు, జూలై 1: పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ సతీష్‌కుమార్, డీటీ సురేష్, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ శ్యామలమ్మ, వైస్ ఎంపీపీ తిప్పయ్య, మాజీ సర్పంచులు ఆనంద్‌గౌడ్, రవి, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, యాకుబ్‌అలీ, నాయకుడు శ్రీనివాసులు ఉన్నారు.

సైక్లింగ్ పోటీలు ప్రారంభం..

మాగనూరులో స్పీడ్ సైక్లింగ్ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. పేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం ఆధ్వర్యంలో మాగనూరు, కృష్ణ మండలాలకు చెందిన 12 నుంచి 15ఏండ్ల బాలురకు మాగనూర్ నుంచి కున్సి వరకు 5కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి, సైకిల్ తొక్కారు. పోటీల్లో దర్శన్, ఆకాశ్, రాకేశ్, అక్బర్, గణేశ్, సందీప్‌గౌడ్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని గోపాలం తెలిపారు.

కృష్ణలో..

కృష్ణ, జూలై 1 : మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. త్వరలోనే 10గ్రాముల బంగారం కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అస్కాని నరేందర్, మాజీ జెడ్పీటీసీలు బాలనర్సింహులు, ఎంపీటీసీ సీజీ గోపర్దన్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో వసతులు కల్పిస్తాం..

మక్తల్, జూలై 1 : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నిబంధనల ప్రకారంగా అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్‌లోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వెనుకభాగంలో దుర్గంధం వస్తుందని, ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు తెలిపారు. ప్రహరీ వర్షానికి కూలిపోయిందని చెప్పారు.

చెక్కుల పంపిణీ..

మక్తల్ మండలంలోని 66మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే శ్రీహరి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ సువర్ణరాజ్, మాజీ ఎంపీపీ హన్మంతు, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

మూసాపేటలో నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట, జూలై 1 : అతిపురాతన రామస్వామి గుట్టపై ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. రామస్వామి గుట్టపైకి వెళ్లేందుకు ఉన్న దారి కోతకు గురవడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొంతదూరం వరకు సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఆ పనులను సోమవారం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మూసాపేట రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అస్కాని నరేందర్, మాజీ జెడ్పీటీసీలు బాలనర్సింహులు, ఎంపీటీసీ సీజీ గోపర్దన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K. ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రొయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి
● ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 1 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజల ఫిర్యాదులను అధికారులు పరిశీలించి నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌వో రవికుమార్, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఆర్‌డీవో నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 1 : వన మహోత్సవంలో భాగంగా విస్తృతంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు మండలాల్లో పర్యటించి వన మహోత్సవ కార్యక్రమంపై సమీక్షించాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూలై ఒకటి నుంచి ఆగస్టు 31వరకు జిల్లాలో స్టాఫ్ డయేరియా కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, విద్యా, మున్సిపాలిటీ, నీటి పారుదల, పంచాయతీ, టాస్క్ ఫోర్స్ కమిటీ, వివిధ శాఖలు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ, పంచాయతీ శాఖ అధికారులు పారిశుధ్యం, ఫాగింగ్, నీటి ట్యాంకుల శుభ్రత, వాటర్ లీకేజీ వంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాత ఇండ్లలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు.

పరిశ్రమల అనుమతులు ఇవ్వాలి..

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలో ఇవ్వాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక సమావేశంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో టీజీఐ పాస్ ద్వారా ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు కావాల్సిన అనుమతులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని తెలిపారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా పరిశ్రమల శాఖలు విద్యుత్ శాఖ, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, బాయిలర్స్ శాఖలకు అనుమతులు నిర్దేశిత సమయంలోగా మంజూరు చేయాలని సూచించారు.

జిల్లాలో టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులకు నెలకొల్పిన సేవా రంగంలో 15 యూనిట్లకు రూ.50లక్షల 81వేల పెట్టుబడి రాయితీలను కలెక్టర్ మంజూరు చేశారు. పోలేపల్లి సెజ్‌లో పరిశ్రమలకు అవసరమైన నీటి వసతిని కల్పించాలని, సెజ్ చుట్టూ అవసరమైన ప్రహరీ గోడను వెంటనే నిర్మాణం చేయించాలని, పరిశ్రమల ద్వారా వ్యర్థ పదార్థాలు బయటకు రాకుండా శుద్ధీకరణ ప్లాంట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల జనరల్ మేనేజర్ బాబూరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, భూగర్భజల వనరుల శాఖ అధికారి రాజేందర్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ వాయిదా

పాలమూరు, జూలై 1 : స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ఈనెల 3వ తేదీన అతిథి అధ్యాపకులకు నిర్వహించాల్సిన ఇంటర్వ్యూ అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

మద్దూరు (కొత్తపల్లి), జూలై 1: అర్హులైన రైతులందరికీ రుణమాఫీతో పాటు రైతుభరోసా ఇవ్వాలని వివిధ గ్రామాల రైతులు అభిప్రాయపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పదెకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాలన్నారు. అలాగే పంట సాగుచేసిన వారికే ఇవ్వడం ద్వారా మేలు జరుగుతుందని మరికొందరు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్‌సుధాకర్, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

సామాజిక అవగాహన అవసరం

మక్తల్, జూలై 1 : విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ పోలీసు బాలరాజు అన్నారు. సోమవారం మక్తల్ మండలం జక్లేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సామాజిక అంశాలపై షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ చదువుతోపాటు సమాజంపై అవగాహన ఉండాలన్నారు. విద్యార్థినులను, మహిళలను వేధింపులకు గురిచేస్తే 87126 70398 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

జీరో బిల్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలి

ధన్వాడ, జూలై 1 : ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని జీరోబిల్లు రాని వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సాయికుమార్ తెలిపారు. ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, ప్రజాపాలన దరఖాస్తుతో రావాలన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

ధన్వాడ, జూలై 1: మండలంలోని యంనోని పల్లిలో వాటర్‌మెన్ దాసరి ఆంజనేయులు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామ కార్యదర్శి బాలస్వామి ఆదేశాలతో విధి దీపాలకు స్విచ్ వేస్తుండగా, విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే మరికల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం వైద్యులు మెరుగైన వైద్యం నిమిత్తం మహబుబ్‌నగర్‌కు తరలించారు.

నోడల్ అధికారికి సన్మానం

నారాయణపేట, జూలై 1: ఇంటర్మీడియట్ విద్య పటిష్టతకు ప్రతి లెక్చరర్ కృషి చేయాలని నోడల్ అధికారి సుదర్శన్‌రావు అన్నారు. సోమవారం నోడల్ అధికారిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా లెక్చరర్ల సంఘం 475 ఆధ్వర్యంలో నోడల్ అధికారిని పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, కార్యదర్శి పరశురాములు, ట్రెజరర్ రాజేశ్, రాంరెడ్డి, లక్ష్మీరెడ్డి, అనంతరెడ్డి, శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన

మరికల్, జూలై 1 : నూతన చట్టాలు అమల్లోకి రానున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. గతంలో ఉన్న శిక్షలను పెంచారని, జీరో ఎఫ్‌ఐఆర్ ఐను చట్టబద్ధం చేయడం, ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించడం, మైనర్లు, మహిళలు, సీనియర్ సిటిజన్లు పోలీస్‌స్టేషన్‌కు రాకుండా నేరుగా ఇంటి నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు. పోలీసులు ఇంటి వద్ద విచారణ చేస్తారని తెలిపారు. సమావేశంలో మరికల్ ఎస్సై మురళి పాల్గొన్నారు.

మన చరిత్రను తెలుసుకోవాలి

● గ్రంథావిష్కరణలో కలెక్టర్ సిక్తా పట్నాయక్

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట రూరల్, జూలై 1 : చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సీఎన్‌ఆర్ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ సభను నిర్వహించారు. ఈ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లా సంస్కృతిపరంగా విలక్షణమైందన్నారు. భాష, సాహిత్యం, కళారంగాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. సాహితీవేత్త డాక్టర్ ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి పాలమూరు జిల్లా సంస్థానాల సాహిత్య పోషణ గురించి వివరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు తదితరులు 1943 సంవత్సరంలో నెలకొల్పిన సారస్వత పరిషత్తు 80ఏండ్ల కృషిని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రతి జిల్లా సమగ్ర సంపుటాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని, ఇప్పటికే 19జిల్లాల సమగ్ర సంపుటాలు ఆవిష్కృతమయ్యాయని వెల్లడించారు. గ్రంథానికి వ్యాసాలు సమకూర్చడంలో విశేషంగా కృషిచేసి ఇటీవల దివంగతుడైన తాటి నర్సప్పకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం 40మంది రచయితలను జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో సీఎన్‌ఆర్ ద్వారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు నారాయణగౌడ్, సమగ్ర స్వరూప గ్రంథం కోర్ కమిటీ సభ్యులు తాటి కృష్ణ, రామ్మోహన్‌రావు, కురుమన్నయాదవ్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

● నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, జూలై 1 : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని జనరల్ దవాఖాన, ప్రభుత్వ చిన్నపిల్లల వైద్యశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని వివిధ విభాగాలను, రికార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అవసరమయ్యే మందులు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి..

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో బాధితుల నుంచి ఆమె ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 55 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో, అధికారులు ఉన్నారు.

వైద్యుల సేవలు మరవలేనివి

జడ్చర్లలో డాక్టర్లను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు

జడ్చర్ల టౌన్, జూలై 1: అపద లో ఉన్న వారికి నిస్వార్థంగా అందిస్తున్న వైద్యుల సేవలు మరవలేనివని సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్లలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో 35మంది వైద్యులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది వైద్యులను సత్కరించారు. అలాగే ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సర్కారు దవాఖానలో పనిచేస్తున్న డాక్టర్లను సత్కరించారు. వేర్వేరు కార్యక్రమాల్లో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నయీమొద్దీన్, శ్యాం సుందర్, రవిశంకర్, శంకర్‌బాబు, సత్యనారాయణరెడ్డి,జమీలాబేగం, శివరాములు, ఆశీర్వాదం, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలామణి, గోపాల్‌గౌడ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

మండల వైద్యాధికారికి సన్మానం

మాగనూరు, జూలై 1 : మాగనూరు, కృష్ణ మండలాల ఆర్ఎంపీలు, పీఎంపీ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా మాగనూరు పీహెచ్ సీలో డాక్టర్ నాగజ్యోతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ ఉమ్మడి మండల అధ్యక్షుడు సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తాయప్ప, రాంచందర్, ఖాజా, హుస్సేని, సిద్ధు, రమేశ్, సాయిబన్న, కృష్ణయ్య పాల్గొన్నారు.

వైద్యులు దైవ సమానులు

నారాయణపేట టౌన్, జూలై 1 : వైద్యులు దైవసమానులని ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ జనరల్ ఫిజిషియన్ గందెకార్తీక్‌ను ఆయన శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో నర్సింహులు, వసంత్‌కుమార్, రామకృష్ణ, ప్రసాద్‌రావ్, హరీశ్‌ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

మాగనూరులో వైద్యాధికారి నాగజ్యోతిని సన్మానిస్తున్న దృశ్యం

గుండెపోటుతో ఏఎన్ఎం మృతి

కృష్ణవేణి(ఫైల్)

నవాబ్‌పేట, జూలై 1 : గుండెపోటుతో ఏఎన్ఎం మృతిచెందిన ఘటన సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చోటుచేసుకున్నది. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో కృష్ణవేణి(34) కొంతకాలంగా అవుట్ సోర్సింగ్ కింద ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నది. సోమవారం ఉదయం 9గంటలకు విధుల్లో చేరి గర్భిణులకు చికిత్స చేస్తుండగా, ఛాతిలో నొప్పి రావడం తో మెడికల్ ఆఫీసర్ నరేశ్‌చంద్రకు విషయం చెప్పింది. ఆయన చికిత్స అందిస్తుండగానే కుప్పకూలి కింద పడిపోయింది. వెంటనే సీపీఆర్ చేస్తూనే 108 వాహనంలో జిల్లా దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది.

దయాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా నివాళి

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), జూలై 1: చిన్నచింతకుంటలో అమరచింత, మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత దయాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డిని పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి దయాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దొడ్డు వడ్లకైనా అంతే శ్రమ.. బోనస్ ఇవ్వాల్సిందే

భూత్పూర్‌లో డీఏవోకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

భూత్పూర్, జూలై 1: రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు భూత్పూర్‌లో డీఏవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్చారు. సన్నవడ్లకైనా, దొడ్డు వడ్లకైనా శ్రమ అంతే ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో రైతులు తిరుపతయ్యగౌడ్, రాములు, రాకేశ్, బోరింగ్ నర్సిములు, శివయ్య పాల్గొన్నారు.

రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలి

రైతులందరికీ రైతుబంధు(రైతు భరోసా) ఇవ్వాలని రైతులు కోరారు. మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో సింగిల్‌విండో చైర్మన్ చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు మహాజన సభలో రైతులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినట్లుగానే రైతులందరికీ రైతుభరోసా పథకాన్ని అమలుచేయాలన్నారు. అనంతరం డీఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే మహాజనసభనిర్వహించామన్నారు. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో మురళీధర్, సీఈవో రత్నయ్య, ఆడిటర్ సాదత్, ఏఈవోలు, సింగిల్‌విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ధన్వాడ, జూలై 1 : మండలంలోని మందిపల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకు